
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 27 ఆగస్టు 2024



శ్రీసిటీకి 'బ్రాండ్ ఆఫ్ ది డికేడ్' అవార్డు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ప్రముఖ సమీకృత వ్యాపార నగరం శ్రీసిటీ మరో ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకుంది. హెరాల్డ్ గ్లోబల్ ఇంటర్నేషనల్ బ్రాండ్ అడ్వర్టైజింగ్ రీసెర్చ్ అండ్ కన్సల్టింగ్ (బి ఎ ఆర్ సి) ముంబైలో నిర్వహించిన గోల్డెన్ బ్రాండ్ కాన్‌క్లేవ్ 2024లో ఈ దశాబ్దపు అత్యుత్తమ బ్రాండ్ (బ్రాండ్ ఆఫ్ ది డికేడ్) అవార్డుతో శ్రీసిటీని సత్కరించింది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్వీకరిస్తూ అత్యుత్తమ వ్యాపార పద్ధతుల పట్ల తమ నిబద్ధతకు ఇది అద్దం పడుతుందన్నారు.



టిడిఆర్ బాండ్ల అవినీతిపై కమిటీ

శెట్టిపల్లి భూముల్లో ఐటి హబ్ ఏర్పాటుకు కృషి
చెవిరెడ్డి అవినీతిపై మంత్రి దృష్టికి పులివర్తి నాని
తుడా, కార్పొరేషన్ సమీక్షలో నారాయణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రూ.454 కోట్ల నిధులను విడుదల చేశారని మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. టిడిఆర్ బాండ్ల అవినీతిపై కమిటీ వేసి, అర్హులకు న్యాయం చేస్తామని చెప్పారు. సోమవారం శ్రీవారి దర్శనం అనంతరం తుడా సమావేశ మందిరంలో తుడా, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుపతి, చంద్రగిరి ఎంఎల్‌ఎలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ, కమిషనర్ ఎన్.మౌర్య, తుడ వీసి వెంకటరమణ హాజరయ్యారు. అనంతరం మంత్రి నారాయణ విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా ఉందన్నారు. తుడా ఆదాయం సంవత్సరానికి 15 కోట్లు ఉంటే ఖర్చులు కూడా 15 కోట్లు చూపి ఏం అభివృద్ధి చేశారని అధికారులను ప్రశ్నించారు.

త్వరలోనే టిడిఆర్ బాండ్ల సమస్య పరిష్కారం

రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో వేలాది ఎకరాల భూములు తీసుకుని రోడ్లు వేశారని, భూములు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లను వైసిపి అనుకూలంగా ఉండేవారికి ఇచ్చారని చెప్పారు. అర్హులకు ఇవ్వలేదన్నారు. దీనిపై ఓ కమిటీని వేసి వచ్చే నెలలో అర్హులకు టిడిఆర్ బాండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగిల్ డెస్క్ పద్ధతిలో భవనాల అనుమతులు ఇస్తామన్నారు.



గత వైసిపి పాలనలో తుడ అభివృద్ధిపై మంత్రి సమీక్ష

శెట్టిపల్లి సమస్య పరిష్కరిస్తా

తిరుపతి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి సమస్య పరిష్కరించాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంత్రి నారాయణను కోరడంతో ఈ భూ సమస్యను పరిష్కరించడానికి తన వంతు చర్యలు తీసుకుంటానని మంత్రి నారాయణ తెలిపారు. శెట్టిపల్లిని ఐటి హబ్ గా మార్చడానికి కృషి చేస్తామని చెప్పారు. దీంతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొత్త కనెక్షన్ తిరుపతి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో చేపట్టేలా పరిశీలిస్తామన్నారు. స్మార్ట్ సిటీ పథకంలో రాష్ట్రం వాటా రాకపోవడంతో ఆగిపోయిన పనులు మరింత వేగంగా పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దీంతోపాటు ఆటోనగర్ విస్తరించడమా లేదంటే మరో ఆటోనగర్ నిర్మించడమా అనేదానిపై తాను మరోసారి తిరుపతికి వచ్చి పరిశీలిస్తానని చెప్పారు. తుడా లేఅవుట్లు ఎన్ని ఉన్నాయి? ఎన్ని వేలం వేశారు. ఎంత ఆదాయం వచ్చింది? కోర్టు కేసులు ఎన్ని ఉన్నాయి? వాటిని గురించి మంత్రి అధికారులను తుడా విసిని అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు సమగ్రంగా తీసుకొని విజయవాడకు రావాలని వీసి తో పాటు తుడా అకౌంటెంట్ కూడా సమావేశానికి రావాలని కోరారు.

చెవిరెడ్డి అవినీతిపై విచారణ జరిపించండి

వైసిపి పాలనలో తుడా ఛైర్మన్‌గా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవినీతిపై విచారణ జరపాలని ఎంఎల్‌ఎ పులివర్తి నాని మంత్రి నారాయణ దృష్టికి తెచ్చారు. 2019 నుంచి 2024 వరకు విమాన ఛార్జీల బిల్లులు పరిశీలించాలని కోరారు. తుడా నిధులతో కొనుగోలు చేసిన కుర్చీలు, బెంచీలపై చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. రాయలచెరువు రోడ్డులో నిర్మిస్తున్న టవర్ల నిర్మాణంలో అవినీతిపై విచారణ చేపట్టాలని కోరారు. తుడా పరిధిలో అనర్హులు తిష్టవేసి జీతాలు తీసుకుంటున్నారన్నారు. తుడా పరిధిలో లేఔట్ వేసి వెంచర్ వేసే వాటిని వ్యాపారం చేశారని, రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. సూరప్పకశం పద్మనగర్ లేఔట్‌పై విచారణ జరపాలని కోరారు. తిరుచానూరు పెద్ద చెరువును పూడ్చడం వల్ల అనేక కాలనీలు మునిగిపోయే పరిస్థితి ఉందని, దాన్ని బాగు చేయాల్సిన బాధ్యతను మంత్రి తీసుకోవాలని కోరారు.



సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న వి.నాగరాజు

'కుప్పానాయుడు' స్ఫూర్తితో పోరాటాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

విద్యుత్ సంస్కరణల అమల్లో టిడిపి కూటమి, వైసిపిది ఒకే విధానమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నాగరాజు అన్నారు. పుత్తూరు సిఐటియు కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు కుప్పానాయుడు 13వ వర్ధంతి సభ సోమవారం జరిగింది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెంకటేష్ అధ్యక్షత వహించారు. కుప్పానాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైసిపి హయాంలో విద్యుత్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని మాట్లాడిన టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్ల విధానాన్ని అమలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కుప్పానాయుడు రైతు కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదివి పేదల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, దళిత గిరిజనుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గురవమ్మ, సిఐటియు నాయకులు విజయకుమార్, అంబికా, పి.భాస్కర్, విజయ్, కుప్పానాయుడు కుటుంబ సభ్యులు గోపాల్‌నాయుడు, భాస్కర్‌రావు, వేణు పాల్గొన్నారు.


అర్జీలను ప్రభుత్వ కార్యాలయాల్లోనే స్వీకరించాలి: సిపిఎం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కార్యాలయాలను వేదిక చేసుకుని ప్రజల నుండి వినతుల స్వీకరించడం సరికాదని, ప్రభుత్వ కార్యాలయాల్లోనే ప్రజా సమస్యల వినతులు స్వీకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల నుండి సమస్యల అర్జీలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దేశిత ప్రభుత్వ కార్యాలయాలను ఎంపిక చేసుకుని ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి పరిష్కారాలు చూపాలన్నారు.

రూ.50వేల కోట్లతో శ్రీకాళహస్తిలో పరిశ్రమలు

ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ పుట్టినరోజు వేడుకల్లో జి.మాల్యాద్రి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ప్రాంతంలో యువతకు మెండుగా ఉపాధి కల్పించడానికి రూ.50వేల కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కషి చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గురజాల మాల్యాద్రి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, ఎంజీంఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జున నాయుడు 67వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంజీఎం ఆస్పత్రిలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. గుడ్లూరు మల్లిఖార్జున నాయుడు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గురజాల మాల్యాద్రి ఎంజీఎం ఆస్పత్రిలో 25వ మెగా రక్తదాన శిబిరం, గర్భస్థ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాల్యాద్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాను, గుడ్లూరు మల్లికార్జుననాయుడు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చదువుకున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గుడ్లూరు మల్లికార్జుననాయుడు మాట్లాడుతూ తమ కుమారుడు గుడ్లూరు మయూర్, కోడలు ఐశ్వర్య లక్ష్మి ఎంతో శ్రమించి ఎంజీఎం గ్రూప్ సంస్థలను నడుపుతున్నారన్నారు. ఎంజీఎం అందరిదీ అని... తాముము అందరి వారిగానే గుర్తింపు పొందామన్నారు. శ్రీకాళహస్తిలో త్వరలో సీబీఎస్ఈ పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం ఎంజీఎం గ్రూప్ 500 మంది కుటుంబాలుకు ఉపాధి కల్పిస్తోందనీ, రాబోయే రోజుల్లో వెయ్యి కుటుంబాలకు ఉపాధి కల్పించే విధంగా కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, లింగమనాయుడుపల్లి మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచు రామానాయుడు, డాక్టర్ వివేక్, ఎంజీఎం గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు.

వలస కార్మికుని కుటుంబానికి..

రూ.కోటి ఇవ్వాలి

పుష్పిత్ కంపెనీలో వరుస ఘటనలపై నిరసన



ప్రజాశక్తి - ఏర్పేడు

పుష్పిత్ కర్మాగారం ముందు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి, కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ పుష్పిత్ కంపెనీలో 15 రోజుల వ్యవధిలోనే రెండు ఘటనలు జరిగాయని, బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు వారం రోజుల క్రితం అనుమానాస్పద రీతిలో మృతిచెందడాన్ని ప్రశ్నించారు. సమగ్ర విచారణ చేపట్టి, మృతుని కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల, వారి ప్రాణాల పట్ల యాజమాన్యం బాధ్యత వహించి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, రంగయ్య, ధర్మారెడ్డి, విలివేంద్రం పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ మాడ వీధులు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం టిటిడి సివిఎస్వో శ్రీధర్, అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాహనమండపం, భక్తులు గ్యాలరీలలోనికి వచ్చేందుకు మాడ వీధులలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, గ్యాలరీలలోని ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈఈలు సుబ్రహ్మణ్యం, సుధాకర్, డిప్యూటీ ఈవో ఆశాజ్యోతి, ఆర్యోగ శాఖ అధికారి డా.మధుసూదన్ రావు, విజివోలు సురేంద్ర, రామ్ కుమార్, నంద కిషోర్ పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవ ఏర్పాట్లలో భాగంగా...

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీకష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో కష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హరే రామ హరే కష్ణ మార్గంలోని ఇస్కాన్ మందిరంలో రాధాకష్ణలూ, గోపికలకు వేకువజామున 2 గంటల నుంచి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. 5 గంటల నుంచి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. సోమవారం దర్శించుకునేందుకు లక్షల మంది తరలివచ్చారు. ఇస్కాన్ కొచ్చిన ప్రతి భక్తుడికి నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కష్ణ స్వామి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా మైదానంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాధాకష్ణుల చిత్రపటాలు ఏర్పాటు చేసి, వివిధ రకాల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.కపిలతీర్థం సమీపంలోనే రాధాకష్ణుల మందిరంలో రాధాకష్ణుల విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, అన్నా సంధ్యా యాదవ్, బడి సుధా యాదవ్, ఆనంద్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, బాబ్జీ పాల్గొన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో గోకులాష్టమి వేడుకలు నిర్వహించారు.

కొర్లగుంట మారుతీనగర్‌లోని రవీంద్రభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.





'ఈవో అంకుల్' మా కుటుంబాలను ఆదుకోండి

కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారుల వినూత్న నిరసన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

శ్రీవారి మెట్టు మార్గంలో ఉండే చిరు వ్యాపారస్తుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరుతూ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ముందు గత ఆరు రోజుల నుండి ఆందోళన జరుగుతోంది. వారికి మద్దతుగా ఆయా కుటుంబాల్లో ఉన్న చిన్నపిల్లలు కష్ణాష్టమి జయంతి సందర్భంగా కష్ణులు, గోపికలు వేషధారణలో వచ్చి 'ఈవో అంకుల్ మా కుటుంబాలను ఆదుకోండి' అంటూ ప్లకార్డులతో నిరసనలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర మాట్లాడుతూ చిరు వ్యాపారుల సమస్యలను టిటిడి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. చిన్నారులు సైతం నిరసనలో భాగస్వాములైనా యాజమాన్యానికి దయలేకుండా పోయిందన్నారు. ఎర్రచందనం దొంగలను పట్టించడంలో, సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో వీరి పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, చిట్టిబాబు, మల్లికార్జున, లోకనాథం పాల్గొన్నారు.

కార్యదర్శుల కొరత...

అభివృద్ధి పడకేసింది ఎట్టా..?

ప్రజాశక్తి - ఓజిలి



పల్లె పరిపాలనలో ప్రధాన భూమిక పోషించే పంచాయతీ కార్యదర్శుల కొరత ఓజిలి మండలాన్ని తీవ్రంగా వేధిస్తోంది. పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసి పారిశుధ్యం, తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడటంలో కీలకంగా వ్యవహరించాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు కొరత మండలంలో తీవ్రంగా ఉంది. జిల్లా విభజన నేపథ్యంలో ఓజిలి మండలంలోని ఎనిమిది మంది పంచాయతీ కార్యదర్శులు వివిధ ప్రాంతాలకు బదిలీ కావడంతో వారి స్థానంలో నూతన బాధ్యతలు చేపట్టాల్సిన కార్యదర్శులు ఎవరూ మొగ్గ చూపకపోవడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడకేసింది. బదిలీలైన కార్యదర్శుల స్థానంలో నూతన కార్యదర్శులు ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టకముందే మళ్లీ పంచాయతీ కార్యదర్శులకు బదిలీలు ఉండడంతో సిబ్బంది కొరతతో మండల పరిపాలన అధికారులకు తలనొప్పిగా మారింది. బదిలీలు అయినవారి స్థానంలో ఇద్దరు మాత్రమే బాధ్యతలు స్వీకరించారు.

ఉన్న నలుగురు పంచాయతీ కార్యదర్శులతో ఇన్చార్జి పరిపాలన కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాల్లో అభివద్ధి పడకేస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం ఉన్న నలుగురు పంచాయతీ కార్యదర్శులకు ఒక్కొక్కరికి రెండు, మూడు పంచాయతీలకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారిపై పనిభారం పెరిగి ఒత్తిడికి లోనవుతున్నారు. దీంతో పూర్తి స్థాయిలో గ్రామాల్లో సమయాన్ని కేటాయించలేక పోతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీనికి తోడు ఉన్న కార్యదర్శులు కూడా బదిలీ అయిపోతే ఓజిలి మండలంలో కార్యదర్శులు లేక అభివద్ధి కుంటుపడే అవకాశం ఉంది. ఓజిలి మండల పరిసరాల చుట్టూ ఉన్న నాయుడుపేట ,చిల్లకూరు ,చిట్టమూరు ,కోట, దొరవారిసత్రం మండలంలో పూర్తిస్థాయిలో కార్యదర్శులను నియమిస్తున్నారు తప్ప ఓజిలి మండలం వైపు అధికారులు మొగ్గ చూపడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓజిలి మండలాన్ని వెంటాడుతున్న కార్యదర్శుల కొరతపై జిల్లా కలెక్టర్ స్పందించి ఓజిలి మండలంపై దష్టి సారించి పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేషనల్ స్పేస్‌డే లో రెయిన్ బో విద్యార్థులు విజయం

ప్రజాశక్తి- రేణిగుంట

తిరుపతి ఐఐటి ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ స్పేస్ డే ఈవెంట్‌లో రెయిన్‌బో విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జిల్లావ్యాప్తంగా 100కు పైగా పాఠశాలల నుంచి 600కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఉపన్యాసం విభాగంలో మొదటి స్థానంలో విజేతగా అశ్విత శ్రీ (స్వర్ణం), రెండవ స్థానంలో చరణ్కాంత్(రజతం), మూడవ స్థానంలో ధనిష్క (కాంస్య)లో విజేతలుగా నిలిచారు. డ్రాయింగ్ విభాగంలో మొదటి స్థానంలో ఖైరున్నీసా(స్వర్ణం), రెండవ స్థానంలో సాయి సింధు(రజతం), మూడవ స్థానంలో కీర్తి(కాంస్య) పతకాలతో విజేతలుగా నిలిచారు. విద్యార్థులకు విద్యతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీ, స్పోర్ట్స్, జనరల్ నాలెడ్జ్ విభాగాల్లో ప్రతిభను పెంపొందేలా శిక్షణ ఇస్తున్నట్లు విద్యాసంస్థల కరస్పాండెంట్ అతాఉల్లా ఖాన్ తెలిపారు. విజేతలను అభినందించారు.

సేవకు స్ఫూర్తి మదర్ థెరిస్సా : జూలియన్ రాజు

ప్రజాశక్తి - రేణిగుంట

సేవ చేసే ప్రతి ఒక్కరూ మదర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకొని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన ముందుకెళ్తున్నామని ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు అన్నారు. మదర్ థెరిస్సా 114వ జయంతి సందర్భంగా రేణిగుంటలోని ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ 1950లో మనదేశంలో కలకత్తాలో మొదటగా మిషనరీస్ ఆఫ్ చారిటీని స్థాపించారని తెలిపారు. ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ 123 దేశాల్లో మిషనరీస్ స్థాపించి పేదలకు ,రోగగ్రస్తులకూ, అనాథలకూ మదర్ థెరిస్సా సేవ చేశారని అన్నారు. అంతటి మహనీయురాలని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సాటి వారికి సేవ చేసేందుకు సమయాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు అమ్ములు రాజు పాల్గొన్నారు.

రుయాలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రుయా ఆసుపత్రిలోని కంటి విభాగంలో ఈ నెల 25 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తామని కంటి విభాగాధిపతి డాక్టర్ పి.ఎ.ఎస్. చలపతి రెడ్డి తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో సోమవారం రోగులకు, తోటి సహాయకులకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నేత్రదానం చేయండి- ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించండి' అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రుయా సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవిప్రభు పాల్గొన్నారు.

'మానవత' నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి - తిరుపతి సిటి

సమ సమాజ స్థాపనకు, నైతిక విలువల పెంపుకు సామాజిక సేవలే ముఖ్యమని, ఈ దిశగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తుందని వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. తిరుపతి నగరం బైరాగి పట్టెడలోని రాయలసీమ కొండారెడ్డి విద్య సంస్థలో 'మానవత' సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వెంకట కష్ణారెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగినది. బ్రహ్మానంద రెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. సామాజికవేత్త సైకం జయచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మానవత సంస్థకు మూడు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డి పాల్గొన్నారురు. అనంతరం 122వ మానవతా శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా వెంకటరమణ, కార్యదర్శిగా సుకుమార్‌రాజు, కోశాధికారిగా భాస్కర్‌రెడ్డిని ప్రకటించి, ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మానవతా సేవలు పొందేందుకు ఉచితంగా శాంతిరథాన్ని బాడీ ఫ్రీజర్ లను అందుకునేందుకు సెల్ నెంబర్ 9441449525, 62 814 33397 లను సంప్రదించాలని ప్రకటించారు.



చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

జెవివి ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు జెవివి నాయకులు పేర్కొన్నారు. యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం పోస్టర్ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పేరుతో సైన్స్ టాలెంట్ టెస్ట్ ను హై స్కూల్స్ నందు 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.50 లక్షల మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొంటున్నారని తెలిపారు. స్కూలు స్థాయిలో సెప్టెంబర్ 25న, మండల స్థాయి అక్టోబర్ 1న, జిల్లాస్థాయి అక్టోబర్ 27న, రాష్ట్రస్థాయి నవంబర్ 9, 10 తేదీల్లో జరగనున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డప్ప, బిర్లా నాయుడు, లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ నాయకులు ముత్యాలరెడ్డి, నిర్మల, మురళి, మధుసూదన్, రవి, బాల పాల్గొన్నారు.

పర్యావరణహిత వినాయక విగ్రహాలనే వాడండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పర్యావరణహితమైన వినాయక విగ్రహాలనే ప్రజలు వినియోగించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. సోమవారం ఉదయం వినాయక నిమజ్జన ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, పోలీసు, నగరపాలక సంస్థ అధికారులు, తిరుపతి వినాయక నిమజ్జన మహోత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. నిమజ్జనం జరిగే కుంటకు తెలుగు గంగ నీటి ట్రయల్ రన్ ను నిర్వహించారు. కుంటను పూర్తిస్థాయిలో నీటిని నింపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా వినాయక సాగర్ కు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. వినాయక విగ్రహాలను సాగర్ కు తీసుకొచ్చే వాహనాలను వరుస క్రమంలో అనుమతించాలని ఆయన పోలీసులకు సూచించారు. మండపాల వద్ద తగిన భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, నరేంద్ర, డిఎస్పీలు వెంకటనారాయణ, రామకష్ణ, తిరుపతి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, భానుప్రకాష్ రెడ్డి, ఆర్సీ మునికష్ణ పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలోనే మృతి : డిఎఫ్ఒ

ప్రజాశక్తి - యర్రావారిపాలెంరెండు రోజుల క్రితం నెరబైలు పంచాయతీ పులిగోనపల్లి మడిచెరువు డ్యామ్ అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా మృతి చెందిన ఏనుగును ఫారెస్ట్ అధికారులు సోమవారం పంచనామా నిర్వహించారు. ఈ పంచనామా రిపోర్ట్ ప్రకారం మృతిచెందిన ఏనుగు గర్భం దాల్చిందని, వారం రోజుల క్రితం ఏనుగుల దాడిలో మృతి చెందిన ఏనుగు తీవ్రంగా గాయపడిందని, గర్భంలో ఉన్న గర్భస్థ ఏనుగుతో సహా గాయపడి మతి చెందినట్లు పోస్టుమార్టం లో తేలిందని డిఎఫ్ఒ సతీష్ రెడ్డి తెలిపారు.

టిటిడి ఆలయాల అభివృద్ధికి సహకరించండి

జేఈవోకు ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: సత్యవేడు నియోజకవర్గం లోని టిటిడి ఆలయాలు అభివృద్ధికి సహకరించాలని టిటిడి జేఈవో వెంకయ్య చౌదరి ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. సోమవారం తిరుమల లోని టిటిడి కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఈ మేరకు వినతి పత్రం జేఈవోకు అందించారు. త్వరలో సత్యవేడులో నూతన టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేయనున్నామని తప్పక హాజరు కావాలని జేఈఓ వెంకయ్య చౌదరిని ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం జేఈవోను శాలువతో ఘనంగా సత్కరించి శ్రీవారి ప్రసాదం, శుభాకాంక్షలు తెలిపారు. తన వినతులపై జేఈవో సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ కెనడి పాల్గొన్నారు.


జేఈవోను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

కుర్చీలు వితరణ

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోశాలలో గోవులకు పూజ, గోవులకు దానా కార్యక్రమం వనిత క్లబ్ ఆధ్వర్యంలో చేశారు. అనంతరం ఒక ఆశా వర్కర్‌కి రెండు కుర్చీలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రీజన్ ఛైర్మన్ సాయిరాం, జోన్ ఛైర్పర్సన్ సునీత, విసిఐ కోఆర్డినేటర్ బండారు శబరీష్, 2023 వనిత క్లబ్ సెక్రటరీ కళావతి, వనిత క్లబ్ సభ్యులు త్రివుర, దివ్యసాయి, వాసవీ క్లబ్ కోశాధికారి శ్యామ్ సుందర్, దయాకర్ గుప్తా, గుర్రం ప్రసాద్ పాల్గొన్నారు.


కుర్చీలు వితరణ చేస్తున్న దాతలు

నేదురుమల్లి ఫౌండేషన్..నిరుద్యోగులకు అండ

ప్రజాశక్తి - వెంకటగిరి: నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే బాధ్యత నేదురుమల్లి ఫౌండేషన్ కల్పిస్తుందని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాజా భవనంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా మేదరమెట్ల ఫౌండేషన్ కరపత్రాలు శ్రీవెంకటేశ్వర భక్తి ఛానల్ ఛైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సాయి కృష్ణయ్య చంద్ర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ వ్యవస్థ లేకుండా ఉండేందుకే ఫౌండేషన్ ముందుకు వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి తిరుపతి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు నెమ్మల్లపూడి సురేష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే హర్షం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఎన్నో పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడం పట్ల హర్షం రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు రైల్వే డివిజనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు కె సుదర్శన్ రాజు మాట్లాడుతూ2004, జనవరి 1వ తేదీ తరువాత ఉద్యోగం పొందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్ పి ఎస్ విధానాన్ని అమలు చేశారన్నారు. దీన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆల్ ఇండియా రైల్వే మ్యాన్స్ ఫెడరేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, వందలకొద్ది పోరాటాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు చేసింది. చివరికి ప్రధాన మంత్రి జె సి ఎం నాయకులను చర్చలకు పిలిచి, తమ ప్రధాన మైన ఎన్పిఎస్ లో ఎన్ పి ఎస్ ను అమలు చేస్తామని 2004 తరువాత ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరికి చివర బేసిక్ లో 50 శాతం పెన్షన్, డిఎ ను కూడా కలుపుతూ, వైద్య సదుపాయం అందిస్తామని తెలిపారని, కేంద్ర కేబినెట్ ఆమోదించిన సందర్భంగా సోమవారం కార్మికులు తిరుపతి సిడిఒ కార్యాలయ ఆవరణలో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాంచ్ అధ్యక్షులు నారాయణస్వామి, తిరుపతి బ్రాంచ్ కార్యదర్శి రవీంద్ర నాయక్, కోశాధికారి మారయ్య, రోహిణి జగదీష్ దేవేంద్ర పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని చుట్టుగుంట రామాపురం గ్రామంలో ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివర రోజు సోమవారం పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. ఎగువ రామాపురం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి నాగలక్ష్మమ్మ దంపతులు పుష్పయాగం నిర్వహించారు. ద్రౌపది ధర్మరాజుల స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలో అధిష్టింపజేసి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రశేఖర్ రెడ్డి, నాగలక్ష్మమ్మ దంపతులు స్వగృహం నుండి మేళ తాళాలతో వివిధ రకాల పుష్పాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. అమ్మవారికి అర్చకులు పుష్పయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అమరనాథ్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కె నరసింహారెడ్డి, సి రవికుమార్, ముద్దు కృష్ణారెడ్డి, కె వేణుగోపాల్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, రంజిత్ కుమార్, వెంకట కృష్ణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షలు పాత పద్ధతిలో నిర్వహించాలి

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని దూర విద్యా కేంద్రంలో డెక్ ఇచ్చిన ఆదేశాల మేరకు సెమిస్టర్ విధానానికి వెళ్లడం ద్వారా ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న ఉద్యోగులకు, సుదూర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది పరిస్థితులు ఎదురవుతాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని దూర విద్యా విధానాన్ని పాత పద్ధతిలో సంవత్సర విధానంలోనే పరీక్షలు నిర్వహించాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఎస్వీయు దూరవిద్యా విధానంలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి వంటి రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది నిరుద్యోగ విద్యార్థులు, చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కేంద్రం ద్వారా ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. యుజిసి, డెక్ తీసుకున్న అసంబద్ధ నిర్ణయాల వల్ల విభజన ఆంధ్రప్రదేశ్‌లో ఎస్వీ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం చిత్తూరు జిల్లాకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు నిర్వహించే విధానం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య సి.హెచ్ అప్పారావుకు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ కి, ముఖ్యమంత్రికి, గవర్నర్ కి, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రికి, యుజిసి కి, డెక్ సంబంధిత అధినేతలకు విన్నపాలు పంపించినట్లు తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల సౌకర్యం ఎస్వీయు దూరవిద్య కేంద్రంలో సంవత్సర విధానాన్ని పాటించాలని కోరారు.

పారిశుధ్య పరిరక్షణ ఏదీ?

- పట్టించుకోని అధికారులు - ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెబుతున్నా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల సమీపంలో ప్రధాన రోడ్డుపై చెత్తకుండీ నుండి కంపు కొడుతున్నాయి. వాసన భరించలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులే కాక చుట్టుపక్కల గృహాల వారు కూడా వాసన పీల్చలేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. కుళ్లిన చెత్తలో దోమలు చేరి విష జ్వరాలు, డెంగీ, మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు గురి అవుతూ ఆస్పత్రి పాలవుతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్డుపై చెత్తను లేకుండా పూర్తిగా తొలగించి ప్రజలకు ఎలాంటి సమస్యా లేకుండా చూడాలన్నారు. లేని పక్షంలో ప్రజల కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

నిబంధనలు నిల్..

- కూలిన విద్యుత్ స్తంభం
- తృటిలో తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: నిబంధనలు పాటించని విద్యుత్ శాఖ అధికారుల తీరుతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం చోటు చేసుకున్న సంఘటనతో ప్రజలు తృటిలో ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వాస్తవానికి ప్రతి ఐదు సంవత్సరాలకి లేదా పది సంవత్సరాలకు ఒకసారి విద్యుత్ శాఖ పోల్స్ పని తీరుపై పర్యవేక్షించాల్సిన విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సోమవారం పుత్తూరు పట్టణంలోని స్వామి వీధి (సాయి జ్యోతి స్కూల్ వద్ద) సాయంత్రం ఐదు గంటల సమయంలో విద్యుత్ పోల్ పక్కికి పడిపోయింది. దీంతో ఆ కాలనీ వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సోమవారం కృష్ణాష్టమి ప్రభుత్వ సెలవు కావడంతో అటువైపు విద్యార్థులు, ప్రజలు రద్దీ లేక పోవడంతో కాలనీ వాసులు తృటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నామని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పుత్తూరు పట్టణ పరిసర ప్రాంతాల్లోని విద్యుత్ పోల్స్ పర్యవేక్షించి విద్యుత్ వైర్ల పనితీరును పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు. దీనికి తోడు కేబుల్ ఆపరేటర్లు కేబుల్స్‌ను విద్యుత్ ఫోల్స్‌కు కట్టడం వల్ల, ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి వస్తోందని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.


హఠాత్తుగా రోడ్డుపై కూలిన విద్యుత్ స్తంభం

మోసగాళ్ల వలలో పడొద్దు..!

అప్రమత్తంగా వుండాలని యెక్సలెంట్ ఫార్మా కంపెనీ హెచ్చరిక

ప్రజాశక్తి -సత్యవేడు: శ్రీసిటీలోని ప్రముఖ ఫార్ములేషన్స్ పరిశ్రమ 'యెక్సలెంట్ ఫార్మా సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట, కొందరు మోసపూరిత ఉద్యోగ ప్రకటనలను ఇస్తూ నకిలీ వెబ్ సైట్, ఈ మెయిల్ ను ఉపయోగిస్తున్నారని, అలాంటి ప్రకటనలు నమ్మవద్దంటూ ఆ కంపెనీ హెచ్ఆర్, అడ్మినిస్ట్రేషన్ సీనియర్ మేనేజర్ కె విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యెక్సలెంట్ ఫార్మాడాట్ కామ్ పేరుతో ఒక నకిలీ వెబ్ సైట్, ఈ మెయిల్ ఐడిలను ఉపయోగిస్తూ, ఉద్యోగాలు ఇప్పిస్తా మంటూ కొందరు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. మోసగాళ్ల వలలో పడి ఎవరూ నష్టపోవద్దని హెచ్చరిస్తూ, పైన పేర్కొన్న వెబ్ సైట్, ఈ మెయిల్ ఐడీలతో తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, తమ కంపెనీ తరపున మోసగాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విజయ భాస్కర్ రెడ్డి ప్రకటించారు. ఈ మోసపూరిత ప్రకటనలతో ఎవరైనా నష్టపోయి ఉంటే, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. తమ అధికారిక వెబ్‌సైట్, ఈ మెయిల్ ఐడీలు : యెక్సలెంట్ డాట్ కామ్, హెచ్ఆర్.ఎ1అట్‌దరేట్‌ఆఫ్ యెక్సలెంట్ డాట్ కామ్ అని ఆయన తెలిపారు.



అండగా ఉంటాం!

బాధితులకు ఎమ్మెల్యే భరోసా

ప్రజాశక్తి- సత్యవేడు: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో చంద్రయ్య, లక్ష్మి ఇల్లు దగ్ధమైన సంఘటన సత్యవేడు మండలం రాజగోపాలపురంలో ఆదివారం నాడు రాజ గోపాలపురానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. తక్షణ సాయంగా ప్రభుత్వం అందించే బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు 8 వేల రూపాయల ఆర్థిక సాయం ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందించి బాధితురాలికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్నీ సహాయ సహకారాలు అందించే ఏర్పాట్లు వేగవంతం చేయాలని అక్కడే వున్న అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా పక్కా ఇల్లు మంజూరు చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సత్యవేడు ఇన్‌ఛార్జి , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి సురేష్,టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమశివం బాష కోళ్ల చిన్న, జనసేన మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే

తండ్రిని మరపించేలా బొజ్జల పాలన: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిని మరపించేలా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాలన వుందని టిడిపి నేతలు కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 65 రోజులు అయిన సందర్భంగా సోమవారం నాయకులు స్థానిక ఎన్టీఆర్ భవన్ లో మీడియాతో మాట్లాడారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తనదైన శైలిలో శ్రీకాళహస్తిని అభివృద్ధి బాటలో నడుపుతున్నా రన్నారు. శ్రీకాళహస్తిలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజల స్వేచ్ఛ కోసం ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను చూసి అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గెలిచిన వారం రోజుల్లోనే శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రక్షాళన చేసి ఆదాయం పెంచారన్నారు. గత ప్రభుత్వంలో ఆలయంలో వస్తున్న ఆదాయం కంటే నేడు రూ.1.2 కోట్లు అధికంగా వచ్చేలా ఎమ్మెల్యే చేశారన్నారు. రాజీవ్ నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జాకు గురైన స్థలాలను నిజమైన లబ్ధిదారులకు అందించారన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రభుత్వ వసతి గృహాలు పరిశీలించి రెండు నెలల్లోనే వాటిని అభివృద్ధి చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నా రన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ సిల్ట్ తొలగించక పోవడం తో వర్షపు నీరు రోడ్లు, ఇంట్లోకి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. దాని కోసం ఎమ్మెల్యే రూ.50 లక్షలతో సిల్ట్ క్లీనింగ్ చేయిం చారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానం తో ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి బాగా లభిస్తోందన్నారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేసి ప్రజలు వ్యాపారులు స్వేచ్ఛగా వారి వారి వ్యాపారాలు చేసుకునే విధంగా శాంతి భద్రత లను ఏర్పాటు చేశారన్నారు. బొజ్జల పాలన రావడంతో శ్రీకాళహస్తి ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యానాయుడు, విజయ్‌కుమార్, కాపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కంఠా రమేష్, మిన్నల్ రవి, గాదిపాకుల గోపి, సుబ్రహ్మణ్యం నాయుడు, గుత్తా విజయ్, అర్ముగం, కిట్టు, ఖాదర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆచార్య హయగ్రీవ శర్మకి అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఉత్కర్ష మహోత్సవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుండి హయగ్రీవ శర్మకి సంస్కృత భాషకు చేసిన సేవలకు ఈ ప్రాచ్య విద్యా భూషణ్ అవార్డు, లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని ఢిల్లీలో ఉత్కర్ష మహోత్సవంలో అందించి సన్మానించారు. ఈయన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా సంస్కృత విభాగంలో పనిచేసి సంస్కృత భాషాభివృద్ధికి కృషి చేసినందుకు అవార్డును ప్రదానం చేశారు. మీమాంస శాస్త్రంలో నిష్ణాతులు, ఆచార్య సూర్యనారాయణ భట్ కి కూడా ప్రాచ్య విద్యా భూషణ్ అనే అవార్డును, లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని విశ్వవిద్యాలయం తరపున ఉత్కర్ష మహోత్సవంలో ఇచ్చి వారిని సన్మానించారు. ఈయన పాండిచ్చేరి ఫ్రెంచ్ ఇన్‌స్టిట్యూట్లో ఉన్న మ్యాన్ స్క్రిప్ట్ పైన ఈయన విశేష కృషి చేశారు. ఆయన మైసూర్ విశ్వవిద్యాలయంలోనూ సంస్కృత ఆచార్యులుగా పని చేశారు. సంస్కృత భాషకు విశేష కృషి చేస్తూ ఉంటారో, వారికి ప్రతి సంవత్సరం ఉత్కర్ష మహోత్సవంలో సన్మానిస్తూ వారి ద్వారా మరిన్ని సంస్కృతభాషా అభివృద్ధికి ప్రణాళికలు తయారుచేసి, సంస్కృత భాషను జనభాషగా విశ్వభాషగా చేసేందుకు కృషి చేస్తామని వివరించారు.


ఆచార్య హయగ్రీవ శర్మను సన్మానిస్తున్న దృశ్యం

చిరంజీవిని కలిసిన ఈశ్వర్ రాయల్ కుటుంబం

ప్రజాశక్తి -రామచంద్రపురం: పద్మ భూషణ్ అవార్డు గ్రహీత, సినీ నటుడు డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి రామచంద్రపురం మండలం బలిజపల్లి గ్రామానికి చెందిన వీరాభిమాని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవి కుటుంబ సభ్యులు పది కాలాలపాటు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ పొర్లు దండలతో శ్రీవారి మెట్లు మార్గం ద్వారా శ్రీవారి దర్శనానికి వెళ్లిన ఈశ్వర్ రాయల్ కుటుంబ సభ్యులతో సోమవారం చిరంజీవి కలిసి వారిని అభినందించారు. ఈశ్వరాయలకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపి వారి కుటుంబ సభ్యులను అభినందిం చారు. మా కుటుంబం సంక్షేమం కోసం ఆరాటపడుతున్న నా అభిమా ని ఈశ్వర రాయల కుటుంబ సభ్యుల కుటుంబ సంక్షేమం కోసం నేను అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చి వారి కుటుంబ సభ్యులను హైదరాబాదులో ఘనంగా సన్మానించి అభినం దించారు.


చిరంజీవిని కలిసిన అభిమాని ఈశ్వర్‌రాయల్

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వద్ద ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్, రెడ్డి సంస్థ భక్తుల సహకారంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కౌరవ పాండవుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులకు భారీ అన్నదానం నిర్వహించారు. కోట సునీల్ కుమార్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రామచంద్రపురం (చంద్రగిరి): మండలంలో అరిగెల వారి పల్లి, చంద్రగిరి గ్రామాలలో సోమవారం ఉదయం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా మాజీ ఛైర్మన్ జి నరసింహయాదవ్‌లు అరిగెల వారి పల్లెలో కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే పులివర్తి నాని, జి నరసింహయాదవ్‌లకు ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు వి సుబ్రహ్మణ్యం నాయుడు, విరమేష్ రెడ్డి, ఎస్ గౌస్ బాషా, ఏజీ పల్లి బాలకృష్ణ, ఆర్ మునిరత్నం రాయల్, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, నాగరాజు రాయల్, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో: మండలంలోని చుట్టుగుంట రామాపురం గ్రామ సమీపం లోని శ్రీ చిన్మయ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్మయ మిషన్ వ్యవస్థాపకులు మబ్బు సూర్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. భక్తులకు స్వామి తీర్థ ప్రసాదాలు అందించారు.

పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత సదాశివేశ్వర ఆలయ ప్రాంగణంలోని శ్రీ గీతా మందిరము (గీత సమాజం వారిచే) సోమవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు.

క్యాంపస్ : కృష్ణ జన్మాష్టమి వేడుకలు తిరుపతి జీవకోన విశ్వం హైస్కూల్‌లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలపడం చదువులో ఒక భాగమన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటా పాటలు అందరిని అలరించాయి. విద్యార్థినివిద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, విశ్వశ్రీ, ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం, ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.


పట్టు వస్త్రాలు తీసుకెళుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోను ద్వారా తెలిపారు.


వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం నీరువాయి పంచాయతీలో తాగు నీటి బోరు మరమ్మతులకు గురి కావడంతో స్థానిక ప్రజలు సోమవారం గ్రామ సర్పంచ్ సుగప్రియ వెంకటేశులు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన సర్పంచ్ మోటారు బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి వచ్చిన వాటిని తన బాధ్యతగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీజనల్ వ్యాధుల ప్రభావం అధికం కావడంతో గ్రామంలో అపరిశుభ్ర ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నామని, శుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామస్తులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



ఉపాధ్యాయ క్రికెట్ టీమ్‌కి విరాళం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు పట్టణంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో టీచర్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న క్రమంలో పొదలకూరు టీమ్‌పై డక్కిలి ఉపాధ్యాయ క్రికెట్ టీమ్ విజయం సాధించిన సందర్భంగా వారిని అభినందిస్తూ ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గద్దల మునెయ్య క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న గ్రౌండ్‌కి 2 వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా మునెయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయలను ప్రోత్సహించి క్రీడా పోటీలకు పంపిన డక్కిలి ఎంఈవోలు కిల్లా వెంకటేశ్వర్లు , పిన్నిక జగదీష్ బాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీసిఎల్ నిర్వాహకులకి అభినందనలు తెలిపారు.


ఎమ్మెల్యే నాని కలిసిన టిడిపి నాయకుడు గాలి మురళీ నాయుడు

ఎమ్మెల్యే నానీని కలిసిన 'గాలి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీని తిరుపతిలోని ఆయన కార్యాల యంలో తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షులు గాలి మురళీ నాయుడు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ, పూలమాలతో సత్కరించి ముక్కం టి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తి గుడికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వేడాం క్రిష్ణయ్య, రంగంపేట మోహన్ బాబు కాలేజ్ కరస్పాండెంట్ తులసి నాయుడు, జనసేన ఉపాధ్యక్షులు విజయ భాస్కర్ పాల్గొన్నారు.

రేపు కార్ ఛార్జింగ్ షోరూం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో మొట్టమొదట ఈవిఫాస్ట్ కార్ ఛార్జింగ్ షోరూమ్‌ను ఎమ్మెల్యే భానుప్రకాష్ ఈనెల 28వ తేదీ ప్రారంభించనున్నారని ఛార్జ్ జోన్ హెడ్ బిజినెస్ డెవలప్‌మెంట్ యజమాని పి ప్రకాష్, శాంతి థియేటర్ యజమాని పి ఎస్ కృష్ణంరాజులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్ల యజమానులు, పుత్తూరు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

ముక్కంటి సేవలో జగదీశ్వరనాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర నాయుడు కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. జగదీశ్వర నాయుడు మొదట రాహు- కేతు సర్పదోష నివారణ పూజలు చేసు కున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. దర్శనా నంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వ చనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.


ముక్కంటీశుని దర్శించుకున్న జగదీశ్వర్‌నాయుడు

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) PUTTUR
I.P.No.18/2023
Between:
J. Anjani Kumar and another ....Petitioners.
And:
Muppala Siva Raju and another ....Respondents.
NOTICE TO RESPONDENT No.2
To R2) Rayalacheruvu Thulasi Munaiah, S/oR.Munikrishnaiah,D.No.19-14, Chandrappanaidu Kandriga Village, T. R. Kandriga Post, Puttur Mandal, Tirupati district.
Sir,
Please take notice that the petitioners filed the above I.P. against you and another for adjudicating the 1" respondent as an insolvent and vest the petition schedule property of the respondents in the hands of Officials Receiver, Chittoor. The said case is posted to 29-08-2024 for your appearance. If you have got any objections you may appear on 29-08-2024 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hearing date: 29-08-2024
Sri K. PURUSHOTHAM, M.A., B.L.,
Advocates for petitioners,
PUTTUR.

శ్రీ ఘనమైన గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెంబరు 75/2023
షేక్ షహనాజ్ మరియు వగైరా .... వాది
ఎదిరి
షేక్ అహ్మద్ షరీఫ్ ....ప్రతివాది
టు, షేక్ అహ్మద్‌షరీఫ్, తండ్రి లేట్ అజమ్ బాషా, జెన్‌టాక్ట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, 1వ వీధి, తారక రామనగర్, కరకంబాడి గ్రామం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా.
పై నెంబరు దావాలోని వాది అయిన షేక్ షహనాజ్ అను ఆమె తనను, తన కుమారుని కాపురానికి తీసుకొని పొమ్మని మీ పై దావా వేసి యున్నందున పై తెల్పిన కోర్టు వారు పై దావాను మీకు నోటీసు (సమను) కొరకు తే.10-9-2024 దికి వాయిదా వేసియున్నారు. సదరు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల తే.10-9-2024 దినమున ఉదయం 10.30 ని॥లకు మీరు గాని, మీ తరపున లాయరు ద్వారా గానిపై తెల్పిన కోర్టులో తెలుపుకోవలసినది. అట్లు కానియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఇట్లు
ఎ. విజయభాస్కర్, బి.ఎస్సీ, బి.ఎల్.,
వాది తరపున న్యాయవాది.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో
O.S.NO.236/2024
బి.బాలరాజు వగైర ...వాదులు
మరియు
1.జి.దేశయ్య
2. పరమాలపొండయ్య Rep.by చింతలపాళెం మరియు పరమాలపల్లి ...ప్రతివాదులు
జనరల్ నోటీసు
ఇందుమూలముగా తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం చింతలపాళెం మరియు పరమాల పల్లె గ్రామ ప్రజలు యావన్మందికి తెలియజేయడమేమనగా మీ గ్రామ ప్రజలపై వాదులు పై కేసు దాఖలా చేయడమైనది. సదరు రెండు గ్రామస్తులు ఎవరికైనా సదరు విషయం అనగా ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించడం, దీనికి చెందిన భూమి పైవాదులు స్వాధీనం కలిగి ఉండటంపై ఏదైనా అభ్యంతరాలు ఉన్న యెడల గ్రామస్థులు ఎవరైనా ఈ కేసు నందు ప్రతివాదులుగా చేరి వారి అభ్యంతరాలు తెలుపుకొనుటకు గాను పై తెలిపిన కోర్టు నందు తేది 02-09-2024 ఉదయం 10:30 గం॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును. అట్లు సదురు రెండు గ్రామస్థులు ఎవరూ హాజరుకానున్నా సదరు 2 గ్రామస్థుల పరోక్షమున కేసు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
ఇట్లు
ఎ.సుధాకర్, B.A., B.L.,
ఎ.వంశీమోహన్‌కృష్ణ, B.A., L.L.B.,
యం. హేమంత్ కుమార్, B.Com., B.L.,
కె.షణ్ముగ్మం, B.A., L.L.B.,
న్యాయవాదులు, శ్రీకాళహస్తి.
సెల్: 9440425335